చదువు మెలకువ

మొదటి అక్షరాల్లోనే మొత్తం!

మెమరీ టెక్నిక్

చదివేటప్పుడు కొన్ని క్లిష్టమైన పదాలు, పేర్లు, పేర్ల సమూహాల వంటివి గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బంది పడుతుంటాం కదా? అలాంటి సందర్భంలో ధారణానుకూల పద్ధతి (ఇంగ్లిషులో *mnemonics*) బాగా ఉపయోగపడుతుంది. ఈ విధానంలో గుర్తుపెట్టుకోవాల్సిన పదాల్లోని మొదటి అక్షరాలతో ఒక అర్థవంతమైన వాక్యం తయారుచేసుకోవాలి. ఈ వాక్యాన్ని గుర్తుపెట్టుకుంటే చాలు... సంబంధిత పదాలన్నీ స్మరణకు వస్తాయి. ఉదాహరణకు సార్క్ సభ్య దేశాలను *MBBS is PAIN* అనే మాటతో గుర్తుపెట్టుకోవచ్చు. దీని ప్రకారం ఆ సభ్య దేశాలు వరుసగా మాల్దీవులు, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, ఇండియా, నేపాల్ అవుతాయి. ఇలాగే మరికొన్నింటిని మనకు మనం సొంతంగా తయారుచేసుకోవచ్చు.

మా చిరునామా: చదువు ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా - 501 512 ■ edc@eenadu.in

'ఈసారి క్యాంపస్ ఇంటర్వ్యూలో నీకే జాబ్! నీక్కాకపోతే ఇంకెవరికి వస్తుంది ..!'

- స్నేహితులు అలా అంటుంటే ఊహల్లో తేలిపోయాడు ఆకాశ్.

అవును మరి! ఈ నాలుగేళ్లూ క్లాస్‌లో ఫస్ట్ కాబట్టి.. అత్యధిక జీతమిచ్చి అతణ్ని కంపెనీలు ఎగరేసుకుపోతాయన్నది అందరి అభిప్రాయం.

కానీ ఆ రోజు జరిగింది వేరు. క్లాసులో జస్ట్ 'ఎబౌ యావరేజ్' అనిపించుకున్న ఆదర్శ్ జాబ్ కొట్టేశాడు! ఓ పెద్ద ఐటీ కంపెనీలో ఏడాదికి పదిహేను లక్షల జీతంతో ఎంపికయ్యాడు.

మొదట్నుంచీ ఫస్ట్ ర్యాంకు తెచ్చుకున్న తనకి కాకుండా.. ఆదర్శ్‌కి ఆ అవకాశం ఎలా వచ్చింది?

అతడి సీవీ చూశాక గానీ ఆకాశ్‌కి అసలు విషయం అర్థం కాలేదు..

ఆదర్శ్‌లో ఉన్న ఆ 'ఎక్స్‌ట్రా' ఏమిటో..!

ఏడాదికో ఇంటర్న్‌షిప్, దాదాపు ఐదు ఆన్‌లైన్ కోర్సుల సర్టిఫికెట్లు.. ఇవన్నీ చూస్తుంటే కళ్లు చెదిరిపోయాయి ఆకాశ్‌కి!

కాస్త ఎక్స్‌ట్రాలు చేయండి..!

అభిరుచులకీ జై..

నేటి కార్పొరేట్ సంస్థలు ఉద్యోగుల విషయంలో పఠిస్తున్న నయామంత్రం.. అభిరుచులు! క్రీడలూ, సంగీతం, చిత్రలేఖనం.. ఇవి కూడా ముఖ్యమైన అర్హతలుగా మారిపోయాయి. ఆటా,పాటా ఏదైనా సరే తక్షణం మీ సీవీలో చేర్చండి. రాకపోతే నేర్చుకోండి. ఇంతకీ వీటికి ఎందుకింత ప్రాధాన్యం? మనసుపెట్టి మనం లీనమైపోయే ఏ క్షణమైనా.. మనలో 'ఔటాఫ్ బాక్స్' ఆలోచనని రేకెత్తిస్తుంది. దాని ప్రభావం మన పనితీరుపైనా పడుతుంది. కెరియర్‌లోనూ అద్భుతాలు చేయిస్తుంది. బిల్‌గేట్స్ నుంచి అజీం ప్రేమ్‌జీ దాకా ఇలా తమకంటూ మంచి కళాభిరుచి ఉన్నవాళ్లే! మనం చూసిన రెండో ఉదాహరణలో మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయికి తరుణ్‌కి ఎంపిక చేసుకుంది కేవలం ఈ అర్హతతోనే! ఓ కళ లేదా మంచి అభిరుచి మనల్ని కేవలం సృజనకారులుగా మాత్రమే చేసి ఊరుకోదు. మిగతావాళ్లకన్నా ఎక్కువ మానసిక ప్రశాంతతని సొంతం చేస్తుంది. ముఖ్యంగా వీటి ప్రభావం మనల్ని అనారోగ్యాల నుంచి దూరం చేస్తుందని.. నేటి కార్పొరేట్ ప్రపంచం నమ్ముతోంది! ఆఫీసుకి వచ్చినంత సేపు ఉత్సాహంగా, కొత్త సృజనతో, ఉత్తేజంగా పనిచేయాలనే ఏ సంస్థయినా కోరుకుంటుంది కదా! వాటన్నింటిని ఇచ్చే శక్తి కళకీ, క్రీడకీ ఉంది. అందుకే ఈరకం ఎక్స్‌ట్రాలకీ అంత ప్రాధాన్యం!!

అదో ఎమ్మెన్సీ సంస్థ. అక్కడ మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయి కోసం ఇంటర్వ్యూలు. తనవంతు కోసం ఎదురుచూస్తున్న నళిన్‌లో నిమిషనిమిషానికీ ఆందోళన! 2:1 లెక్కన తీసుకుంటారట. చివరిగా.. అతడితోపాటూ ఇంకొక్కరే మిగిలారు. అయితే అతను.. లేకపోతే తాను! అతణ్ని పలకరించాడు నళిన్. మాట్లాడుతూనే యథాలాపంగా అన్నట్టు అతడి 'బయో' చూశాడు. చదివిన కాలేజీ, గ్రేడ్‌లూ, ఇదివరకు పనిచేసిన కంపెనీలో అతడి బాధ్యతలూ అన్నీ చకచకా స్కాన్ చేశాడు. అన్ని స్థాయుల్లోనూ తనకంటే తక్కువే. తనది దాదాపు మూడు టీంలని నిర్వహించిన మేనేజర్ స్థాయి!! కాకపోతే ఇతడికి స్పోర్ట్స్‌లో ఏవో పతకాలూ, సంగీతంలో ఎంతో ప్రవేశం ఉందని రాసుకున్నాడు. 'మరీ చిన్నపిల్లల్లా ఆటలూ, సంగీతం పచ్చు అని రాసుకోవడమేంటీ!' అని నవ్వుకున్నాడు నళిన్. ఆ ఇంటర్వ్యూలో విజయం తనదేననుకున్నాడు. పది నిమిషాల తర్వాత బయటకొస్తున్నప్పుడే అర్థమైపోయింది తాను ఎంపిక కాలేదని. కానీ తరుణ్ మాత్రం రెండో దశ ఇంటర్వ్యూకి వెళ్లడం చూశాడు. తనకన్నా తక్కువస్థాయి ఉండీ అతడెలా సెలెక్ట్ కాగలిగాడు? తరుణ్‌లో బయోలో ఉన్న క్రీడలూ, సంగీతం.. ఓ మెరుపులా కళ్లముందు మెదిలాయి నళిన్‌కి.

అటు ఆదర్శ్, ఇటు తరుణ్ ఇద్దరిలో ఉన్న ఆ లక్షణాన్నే ఎక్స్‌ట్రా కర్యూ అంటున్నారు.. నేటి కార్పొరేట్ పండితులు. ఐక్యూ, ఈక్యూ తెలుసు.. ఇదేమిటీ ఎక్స్‌ట్రా కర్యూ అంటారా? ఇది 'ఎక్స్‌ట్రా కోషంట్'. ప్రతి అంశంలోనూ అందరికంటే కాస్త ఎక్స్‌ట్రాగా ఉండే లక్షణం ఇది. అంటే, కెరియర్‌పరంగా కాస్త అతిచేయడం అన్నమాట! నేటి సంస్థలు దీన్ని రెండురకాలుగా కోరుకుంటున్నాయి. కొత్తవాళ్లలోనైతే మామూలు గ్రేడ్‌లూ, మార్కులతోపాటూ.. నేటితరం కార్పొరేట్ వాతావరణానికి అనుగుణమైన అనుభవం, అదనపు నైపుణ్యాలు ఉండాలని చూస్తున్నాయి. ఇప్పటికే స్థిరపడ్డవాళ్లలోనైతే చక్కటి జీవనశైలిని, వికాసాన్ని ప్రతిబింబించే అభిరుచుల్నీ ఆశిస్తున్నాయి. కాస్త వివరంగా చూద్దామా?

అతికి జై..

ఏడాదిపాడవునా ఇంటర్న్‌లు : టెన్త్‌లో 99.9999 మార్కులు తెచ్చుకున్నామా, ఇంటర్‌లోనూ అదరగొట్టామా, ఎమ్సెట్‌లో టాప్ కొట్టామా.. ఐటీలో ఉద్యోగం సాధించామా? అనుకుంటే ఇప్పుడు సరిపోదు. మీరు కంపెనీలోకి రాగానే పెద్దగా కష్టంలేకుండా అక్కడ కలగలసిపోయేటంత నైపుణ్యాలు కోరుకుంటున్నాయి. సాధారణంగా మూడో ఏడాది ఓ నెల, నాలుగో ఏడాది రెండునెలలు ఇంటర్న్‌గా చేస్తాం అందరం. కానీ దానికన్నా ప్రతి ఏడాది సెలవుల్లోనూ మనం ఎందుకు ఇంటర్న్‌గా వెళ్లకూడదు? కార్పొరేట్ వాతావరణం మనకి ఎంతగా పరిచయముంటే.. పని సంస్కృతి మనకి ఎంతగా అలవాటైతే అంతగా మనకి కొత్త సంస్థలు ప్రాధాన్యం ఇస్తాయి. ఇందుకు ఎన్నో సంస్థలు నేరుగా అవకాశాలు కల్పిస్తున్నాయి. కొన్ని సంస్థల తరపున ఇలా ఇంటర్న్‌షిప్‌లు అందించే ఏజెన్సీలూ ఉన్నాయి! ఒక్క ఫోన్‌తో మీరు ఏదో ఒక కంపెనీలో మొదటి ఏడాది నుంచే ఇంటర్న్ కావొచ్చు. కాస్త వెతకండి..

'మూక్స్' : ఒకప్పుడు ఆన్‌లైన్ కోర్సులంటే కొన్నింటికే పరిమితమని అనుకునేవారు. కానీ ఇప్పుడు సముద్రం నుంచి సౌరవిద్యుత్తుదాకా అన్ని నైపుణ్యాలూ ఆన్‌లైన్‌లో నేర్చుకోవచ్చు. ఇందుకోసం మ్యాసివ్ ఓపన్ ఆన్‌లైన్ కోర్సు (మూక్)లు ఎన్నో ఉన్నాయి. మీరు మెకానికల్ విద్యార్థి అయితే యాప్ తయారీ నేర్చుకోవచ్చు, ఐటీలో ఉంటే మెకానికల్‌కి సంబంధించి క్యాడ్ నేర్చుకోవచ్చు, పోనీ మీది కామర్స్ రంగం అనుకుంటే మీ అర్హతలతో పనిలేకుండా అత్యాధునిక సిమ్యులేటర్ సాఫ్ట్‌వేర్‌లతో వర్చువల్ శాటిలైట్ తయారు చేయొచ్చు, క్లాసుల్లో పోగ్రామింగ్ పాఠాలు బోర్‌కొడితే ప్లైథాన్‌తో యానిమేషన్‌లోకి వెళ్లొచ్చు. చెప్పొచ్చేదేమిటంటే.. మీ రంగంకంటే విభిన్నమైన నైపుణ్యాలని మీ సొంతం చేసుకోవడాన్ని నేటి కార్పొరేట్ సంస్థలు వేచి చూస్తున్నాయి. అలాంటి ఎక్స్‌ట్రా మాస్టర్లకే ఎర్రతివాచీ పరుస్తున్నాయి.

సాఫ్ట్‌గా : ఒకప్పుడు చక్కగా రాయడం, చదవడం, మాట్లాడటం వంటి భాషా నైపుణ్యాలనే సాఫ్ట్ స్కిల్స్ అనుకునేవారు. ఇప్పుడు వాటి పరిధి పెరిగింది. మానసికశాస్త్రం, మేనేజ్‌మెంట్ తత్వం కూడా దీనికిందకే వస్తుంది. ఇవన్నీ ఏదోరకంగా సంస్థకి ఉపయోగపడేవే. 'ఈ హెచ్‌ఆర్ వాళ్లతో ఎంత తలపోటో!' అనుకుంటున్నారా? ఓసారి హెచ్‌ఆర్ సైకాలజీయో, పర్సనల్ అడ్మినిస్ట్రేషనో చదివి చూడండి. 'ఐటీ రంగంలో ఎందుకింత ఎగుడుదిగుళ్లు?' అనుకుంటున్నారా ఆరువారాలపాటు 'గ్లోబల్ ఎకనామిక్స్'లో సర్టిఫికెట్ కోర్సు చేయండి. మీకో స్పష్టత వస్తుంది. మీ బహుముఖ ప్రజ్ఞ సంస్థలకీ నచ్చుతుంది.

మనం సువాసనల సబ్బుతో స్నానం చేస్తాం.. మరి అదనంగా అత్తరెందుకు రాస్తాం? ఫోమ్‌తోనో, క్రీమ్‌తోనో షేవింగ్ చేస్తాం.. అయినా ఆ ఫేస్‌క్రీమ్‌లో, ఫేస్ వాషో ఎందుకు? ఎందుకంటే అవన్నీ అసలుతోపాటు కొసరుగా విలువని పెంచుతాయికాబట్టి. మనల్ని ఆకర్షణీయంగా మారుస్తాయి కాబట్టి. కెరీర్ విషయంలోనూ అంతే. సెంటురాసినంత ఇష్టంగా, క్రీము రాసినంత గమ్మత్తుగా మన సీవీకి ఈ రెండురకాల ఎక్స్‌ట్రాలని కలిపేసుకోవాలి. అదే ఎక్స్‌ట్రా అంటే!!

పది పాసైతే చాలు.. ఆర్‌బీఐ ఉద్యోగం!

పదో తరగతి/ మెట్రిక్యులేషన్ విద్యార్హతతో నెలకు రూ.20,000కు పైగా జీతం పొందే అవకాశం వచ్చింది! అది కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాల్లో!

దేశవ్యాప్తంగా 526 ఆఫీసు అటెండెంట్ పోస్టులను భర్తీ చేయటానికి ఆర్‌బీఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం... ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి హైదరాబాద్ ఆఫీసులో 27 పోస్టులున్నాయి. అత్యధికంగా ముంబయి ఆఫీసులో 165, రెండో అత్యధిక సంఖ్యలో బెంగళూరు ఆఫీసులో 58 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఆఫీస్ అటెండెంట్ పోస్టుల్లో ప్యూన్, దర్వాన్, మజ్దూర్ అనే మూడు రకాలుంటాయి..

సుధీర్ చక్రవర్తి చాగంటి
పోటీ పరీక్షల నిపుణులు

ఆఫీస్ అటెండెంట్‌గా విధుల్లో చేరినవారు పదోన్నతిపై సీనియర్ ఆఫీస్ అటెండెంట్‌గా గుర్తింపు పొందవచ్చు. డిగ్రీ పూర్తి చేసినవారికి ప్రమోషనల్ పరీక్ష ద్వారా ఆర్‌బీఐ అసిస్టెంట్ అయ్యే అవకాశాన్నీ కల్పిస్తారు.

- **దరఖాస్తు ముగింపు:** 07.12.2017
- **ఆన్‌లైన్ రాతపరీక్ష:** డిసెంబరు 2017/ జనవరి 2018

దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు వారి వ్యక్తిగత, విద్యా సంబంధ వివరాలను **www.rbi.org.in** వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. జనరల్, ఓబీసీ కేటగిరీలవారు రూ.450 ఆన్‌లైన్ విధానంలో చెల్లించాలి. మిగిలిన కేటగిరీలవారు రూ.50 ఆన్‌లైన్ విధానంలో చెల్లించాలి.

తాజా జాబ్స్

విద్యార్హతలు: 01.11.2017 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 25 సంవత్సరాల్లోపు ఉండాలి. 02.11.1992 నుంచి 01.11.1999 మధ్య జన్మించినవారు ఈ పరీక్షకు అర్హులు.

ఎస్‌సీ, ఎస్‌టీ కేటగిరీలవారికి అయిదేళ్లు, ఓబీసీవారికి మూడేళ్లు, పీడబ్ల్యూడీ వారికి పదేళ్ల మినహాయింపు ఉంది.

పరీక్ష విధానం

రాతపరీక్ష ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది. 120 ప్రశ్నలు, ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. 4 విభాగాల్లో.. ప్రతి విభాగం నుంచి 30 ప్రశ్నలు వస్తాయి. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు కేటాయిస్తారు. రుణాత్మక మార్కులున్నాయి. ప్రతి తప్పు సమాధానానికి 1/4 వంతు మార్కులు కోత విధిస్తారు. ప్రతి సెక్షన్‌లోనూ అర్హత మార్కులు పొందినవారికి లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ (రాష్ట్రభాషపై పరీక్ష) ఉంటుంది. దీనిలోనూ అర్హత సాధించినవారికి మెరిట్ లిస్ట్ ఆధారంగా పోస్టులను కేటాయిస్తారు.

దరఖాస్తు పూర్తిచేసే సమయంలో అభ్యర్థులు ఏ ఆర్‌బీఐ శాఖకు దరఖాస్తు చేసుకుంటున్నారో వివరించాల్సి ఉంటుంది. ఆ శాఖలోని పోస్టులకు మాత్రమే వీరిని అర్హులుగా పరిగణిస్తారు. ఎంచుకున్న ఆర్‌బీఐ శాఖ ఏ రాష్ట్రంలో ఉందో, దానికి సంబంధించిన భాషలో అభ్యర్థుల మాట్లాడగల, రాయగల, చదవగల నైపుణ్యాలను పరీక్షిస్తారు. రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను వెల్లడించి, తరువాత వారికి భాషా ప్రావీణ్య పరీక్షను నిర్వహిస్తారు.

అభ్యర్థులు వారికి ఏయే భాషలపై ప్రావీణ్యముందో దానినిబట్టి మాత్రమే ఆర్‌బీఐ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. రుణాత్మక మార్కులు ఉన్నాయి. కాబట్టి తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలను గుర్తించాలి. పదో తరగతి విద్యార్హతతో పరీక్ష కాబట్టి, ప్రశ్నలస్థాయి సులువుగానే ఉంటుంది.

దాదాపుగా రెండు నెలల సమయం ఉంది కాబట్టి, మంచి మెటీరియల్‌ను సిద్ధం చేసుకుని, ప్రణాళిక ప్రకారం సన్నద్ధమవ్వాలి. రోజులో వీలైనంత సమయం సన్నద్ధతకు కేటాయిస్తే తప్పక విజయం సాధించవచ్చు!

విభాగం	ప్రశ్నలు	మార్కులు	సమయం
రీజనింగ్	30	30	90నిమిషాలు
జనరల్ ఇంగ్లిష్	30	30	
జనరల్ అవేర్‌నెస్ న్యూమరికల్	30	30	
ఎబిలిటీ	30	30	
మొత్తం	120	120	

భాషా నైపుణ్యాలు

ఇంగ్లిష్ రాతలో, సంభాషణల్లో *Phrasal verbs* ను ఉపయోగించడం వల్ల భాష సహజంగా ఉంటుంది. అలాంటి కొన్నింటిని ఉదాహరణల సాయంతో నేర్చుకుందాం!

Fell apart.. బాంధవ్యాలు తెగిపోవడమా!

1. Warm up to somebody = start liking someone as you spend more time with him, especially though you disliked them in the beginning (మొదట ఇష్టపడకపోయినా తర్వాత ఇష్టపడటం).

a) Prasanth: How do you like our new lecturer? Isn't he good at the subject and teaching? (మన కొత్త లెక్చరర్ నీకెలా అనిపించాడు? సబ్జెక్టు బాగా తెలిసి, బాగానే బోధిస్తాడు కదా?)

Jayakumar: As he taught us more and more I warmed up to him. He makes the subject sound very easy (ఆయన బోధించినకొద్దీ ఆయనంటే నాకు ఇష్టం పెరిగింది. విషయాన్ని చాలా సులభం అనిపించేలా చేస్తారు).

b) Vishnu: How did Vinai, our executive take to the new director? (మన ఎగ్జిక్యూటివ్ వినయ్ ఈ కొత్త డైరెక్టర్ అంటే ఇష్టపడుతున్నాడా?)

Eswar: Not much, but it is only a few days since he took over. But I am sure as time goes on he will warm up to him. He is such a nice guy (అంత ఎక్కువేం లేదు. అంటే కొన్ని రోజుల కిందేగా అతను బాధ్యతలు స్వీకరించింది. కానీ కాలం గడిచినకొద్దీ ఆయనంటే ఇష్టపడతాడు. అంత మంచివాడు ఆ డైరెక్టర్).

2. Fell apart – the past tense of fall apart = original meaning – break into pieces. But it also means the breaking up off, of a relationship (అసలర్థం: ముక్కలుగా విరిగిపోవడం. కానీ ఇక్కడ దాని అర్థం సంబంధ బాంధవ్యాలు తెగిపోవడం).

a) Ravi: Prabhakar and Bhaskar are very good friends. They are inseparable (ప్రభాకర్, భాస్కర్ మంచి స్నేహితులు. వాళ్లను విడదీయలేం).

Bhargav: But not anymore. They fell apart over some affair. They are not now on talking terms (ఇప్పుడేం కాదు. ఏదో విషయం మీద వాళ్లకు తేడా లొచ్చాయి. వాళ్లిద్దరూ ఇప్పుడు మాట్లాడుకోవడం లేదు).

b) Doraswamy: What an understanding between our friend and his wife! They are an ideal couple (మన స్నేహితుడికీ, వాళ్లావిడకీ ఎంత అవగాహన! వాళ్లు ఆదర్శ దంపతులు).

Sriram Murthy: Yea. That is really surprising. I don't think there is any chance of their marriage falling apart (అవును, అది నిజంగా ఆశ్చర్యమే. వాళ్ల పెళ్లి వీగిపోతుందనే అవకాశమే లేదు).

- ***1. I warmed up to him***
- ***2. Their marriage fell apart***
- ***3. She was very glad to see the back of her***

3. Glad to see the back of somebody = Happy to see a person go (ఎవరైనా వెళ్లిపోతే సంతోష పడటం, పీడా విరగడైపోయిందని).

a) Rajaram: Gopal doesn't like misers. He is to some extent extravagant, and he hates frugality (గోపాల్‌కు పిసినారులంటే ఇష్టం లేదు. అతను కొంత వరకూ విలాసవంతుడు, అతడికి పొదుపు అంటేనే గిట్టదు).

Srinivas: Oh, is that the reason he was glad to see the back of Balakrishna? Really, he is too much of a saver (అదా కారణం, అతను బాలకృష్ణ వెళ్లిపోతే సంతోషపడటానికి? నిజం చెప్పాలంటే, ఈ బాలకృష్ణ మరీ పిసినారే).

b) Gopi: Are you happy with the guy I introduced to you last night? (నేను నిన్న రాత్రి పరిచయం చేసిన వ్యక్తి నీకు నచ్చాడా?)

Anand: Doesn't he lack manners? I strongly disliked the way he talked. I felt I would be glad to see the back of him as soon as possible (అతనికేమైనా సభ్యత ఉందా? అతను మాట్లాడిన విధానం నాకు అస్సలు నచ్చలేదు. అతను ఎంత త్వరగా వెళ్లిపోతే అంత బాగుండని చాలా కోరుకున్నాను).

ఎం. సురేశన్